“ఎవరైనా పాపపు పనికి పాల్బడితే , అతడు లేచి నిలబడి , తనను తాను పరిశుద్ధ పరుచుకుని , నమాజును ఆచరించి, అల్లాహ్ యొక్క క్షమాభిక్షను అర్థించినట్లయితే , అల్లాహ్ అతడిని తప్పక క్షమిస్తాడు

అలీ ఇబ్న్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “నేను ఎటువంటి వ్యక్తినంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఏదైనా హదీథు వింటే దాని ద్వారా అల్లాహ్ నాకు ఎంత మేలు చేకూర్చ దలిస్తే అంత మేలు చేకూర్చేవాడు (అంత మంచిగా నేను ఆ హదీసును ఆచరించేవాడిని). ఒకవేళ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలలో నుండి ఎవరైనా నాకు హదీథు వినిపిస్తే అతణ్ణి ప్రమాణం చేసి చెప్పమని అడిగే వాడిని . అతడు ప్రమాణం చేస్తే నేను (అతడు చెప్పినది సత్యమని) అతడిని విశ్వసించే వాడిని . అబూబక్ర్ రజియల్లాహు అన్హు ఒకసారి ఒక హదీసును ఉల్లేఖించినారు . ఆయన సత్యము పలికినారు. ఆయన ఇలా అన్నారు : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను : “ఎవరైనా పాపపు పనికి పాల్బడితే , అతడు లేచి నిలబడి, తనను తాను పరిశుద్ధ పరుచుకుని , నమాజును ఆచరించి, అల్లాహ్ యొక్క క్షమాభిక్షను అర్థించినట్లయితే , అల్లాహ్ అతడిని తప్పక క్షమిస్తాడు ”, తరువాత ఆయన (అబూబక్ర్ రజియల్లాహు అన్హు ఈ ఆయతును పఠించినారు: [وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنْفُسَهُمْ ذَكَرُوا اللهَ فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ} [آل عمران: 135} {మరియు ఎవరైతే , అశ్లీలపనులు చేసినా , లేదా తమకు తాము అన్యాయం చేసుకున్నా, అల్లాహ్ను స్మరించి తమ పాపాలకు క్షమాపణ వేడుకుంటారో ! మరియు అల్లాహ్ తప్ప , పాపాలను క్షమించగలవారు ఇతరులు ఎవరున్నారు ? మరియు వారు తాము చేసిన (తప్పులను) బుద్ధిపూర్వకంగా మూర్ఖపుపట్టుతో మళ్ళీ చేయరు !} [సూరహ్ ఆలి ఇమ్రాన్ : 3:135]

[ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ , అన్నసాయీ కుబరా, ఇబ్నెమాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు :]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు : (అల్లాహ్ యొక్క) దాసులలో ఎవరైనా ఏదైనా పాపపు పనికి పాల్బడితే , అతడు లేక ఆమె తనను తాను పరిశుద్ధపరుచుకుని (వుదూ అవసరమైతే వుదూ, లేక ఘుసుల్ అవసరమైతే గుసుల్ ఆచరించి), నిలబడి తను పాల్బడిన పాపానికి పశ్చాత్తాప పడే సంకల్పముతో , రెండు రకాతుల నమాజు ఆచరించి, అల్లాహ్ ను క్షమాభిక్ష కోరితే అల్లాహ్ తప్పకుండా క్షమిస్తాడు . తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క వాక్కులను పఠించినారు : {والذين إذا فعلوا فاحشة أو ظلموا أنفسهم ذكروا الله فاستغفروا لذنوبهم ومن يغفر الذنوب إلا الله ولم يصروا على ما فعلوا وهم يعلمون} {మరియు ఎవరైతే, అశ్లీలపనులు చేసినా , లేదా తమకు తాము అన్యాయం చేసుకున్నా, అల్లాహ్ను స్మరించి తమ పాపాలకు క్షమాపణ వేడుకుంటారో ! మరియు అల్లాహ్ తప్ప , పాపాలను క్షమించగలవారు ఇతరులు ఎవరున్నారు ? మరియు వారు తాము చేసిన (తప్పులను) బుద్ధిపూర్వకంగా మూర్ఖపుపట్టుతో మళ్ళీ చేయరు !} [సూరహ్ ఆలె ఇమ్రాన్ : 3:135]

http://www.sunnah.global/hadeeth/te/show/65063